

# కలకాలం నిలిచేది

మాధవరావు రామన్నగూడెంలో బస్సుదిగేసరికి సాయంత్రం నాలుగయింది చుట్టూ కలయజూశాడు.

ఊరు చాలా మారింది. మారదా మరి! తానా ఊరొచ్చి ఒకటా రెండా... ఇరవయ్యేళ్లు దాటిపోయింది. ఇంత కాలం తాను రావల్సిన అవసరం లేకపోయింది. ఆ 'మామిడి తోట' వ్యవహారమంతా మామయ్యే చూసుకొనేవాడు.

# దీపావళి కథల పోటీలో రూ 600 లు బహుమతి పొందిన కథ

"పోనీ ఓసారి నువ్వెళ్లిరారా!" అంటూండే వాడు మామయ్య. పనివుందని తప్పించుకొనేవాడేకాని... తనకీ వూరు రావాలంటే ఏదో భయంగా ఉండేది. ఎంతో బాధగా ఉండేది. ఇప్పుడు మామయ్య లేడు. తనకు రాక తప్పలేదు.

తీరా బస్సుదిగాక ఊళ్లోకి వెళ్లటానికి కాళ్లాడటం లేదు" గుండెలు దడదడలాడుతున్నాయి. ఏదో భయం. ఎంతో బాధ.

రాధని చూడాల్సి వస్తుందని భయపడటానికి ఆమె ఇప్పుడక్కడ లేదు. రాధ కన్యాయం చేసానని తన్నెవరయినా నిందించటానికి ఆ సంగతి ఎవ్వరికీ తెలియనే తెలియదు. అయినా అతన్ని రాధ స్మృతులు భయపెడుతున్నాయి. గతం బాధ పెడుతోంది.

"ఎక్కడికి వెళ్లాలి బాబుగారూ!" అని రిక్షావాడడిగేసరికి స్పృహలోకి వచ్చాడు మాధవరావు.

ఓహో! ఇప్పుడూళ్లో రిక్షాలు కూడా ఉన్నాయన్నమాట!... రిక్షాయెక్కి "పూజారి కామయ్యగారింటికి పోనియ్!" అన్నాడు. రిక్షా కదిలింది.

ఇరవయ్యేళ్ల క్రితం ఈ వీధులన్నీ మట్టిమయం. వానకు పడితే బురద. ఇప్పుడు? తారురోడ్డు. రిక్షా చకచకా పరిగెత్తిపోతోంది.

తాతయ్యగారి వీధిలోకి రిక్షా తిరిగింది... అదిగో! అదే బుచ్చిబాబుగారి పెంకుటిల్లు. చిత్రం! ఇప్పటికీ ఆ యిల్లు చెక్కు చెదరలేదు. అందులోనే ఎడంవైపు రాధా వాళ్ళు ఉండేవారు. రాధ పరుగులెత్తిన గచ్చు అరుగులు, రాధ బొట్టు పెట్టిన గడప, రాధ ముగ్గులు పెట్టిన మెట్లు... ఊహల్లో మాత్రం మిగిలిన గతంలా ఒక్కసారి కనిపించి కనుమరుగయిపోయాయి! ఏదో బాధ గుండెల్లోంచి గొంతులోకి పొంగి వచ్చింది. నీటి తెరలు మాధవరావు చూపులకి అడ్డు వచ్చాయి. చటుక్కున చేరుమాలకికళ్లొత్తుకున్నాడు.

ఎవరో రిక్షా పక్కనుంచి వెడుతూ తొంగి చూసారు. వీధిలో ఆడుకుంటున్న పిల్లలు ఆటలాపి చూసారు. అరుగులమీద కూర్చున్న ఆడవాళ్ళు కబుర్లాపి చూసారు. తనని వాళ్లంతా చూస్తున్నారని చూసిముడుచుకు పోయాడతను.

అదిగో!... అనందులోనే తన తాత ముత్తాతలు కట్టించిన పెద్దరుగుల పెంకుటిల్లుంది. అక్కడికివెళ్ళి 'నేను పుట్టిపెరిగిన ఇల్లిదే' అని తానిప్పుడంటే వాళ్ళు నవ్వరూ!

జీవితంలో ఏదయినా అంతే! చేతుల్లో ఉన్నంత వరకే తన స్వంతం. చేజారాక ఏదీ తనదికాదు. పెద్దవాళ్ళు ఇల్లు అమ్మేసారు.. ఇప్పుడా యిల్లు తనది కాదు. పెద్దవాళ్ళు రాధనుండీ తన్ను విడదీసారు...ఇపుడు రాధ తనదికాదు. రేపటి నుంచి మామిడితోట కూడా తనదికాదు... తన చేతులతో తానే దూరం చేసుకోటానికి వచ్చాడిప్పుడు!

"దిగండిబాబూ!" అని రిక్షావాడు హెచ్చరించే వరకు కామయ్యగారిల్లు వచ్చిందని కూడా అతను గుర్తించలేదు. రిక్షావాడికి డబ్బులిచ్చేసి కామయ్యగారింటి ముంగిట్లోకి వచ్చి అక్కడ నిలబడ్డ పిల్లవాడ్ని అడిగాడు. "కామయ్యగారున్నారా బాబు!"

"తాతయ్యా? లేరు..."

ఇంతట్లో ముంగిట్లోకివచ్చిన ముత్తయిదువ "ఎవరుబాబు?" అని కళ్లు చికిలించి అడిగింది.

మాధవరావు ఆవిడ్ని గుర్తుపట్టాడు. కామయ్యగారిభార్య "నేనే పిన్నిగారు! సుబ్బారాయుడు గారి మనవడ్ని...మాధవూ అని పిల్చేవారు మీరు."

ఆవిడ ముఖమింత చేసుకుంది. "అరె, నువ్వాబాబు! చూపు తగ్గిపోయింది. గుర్తుపట్టలేకపోయా... రాబాబూ! అలాకూర్చో! మీబాబయ్యగారి కింకా ఊరమ్మట తిరిగే ఓపిక మిగిలుంది..." అనినవ్వి మంచినీళ్ళు తెమ్మని కోడలికోకేక పెట్టింది.

మాధవరావు కాళ్ళు కడుక్కుని మంచినీళ్ళుత్రాగాక "...ఇవేళోరేపోను వస్తావని అనుకుంటున్నారుబాబూ!...ఒరేయ్ బాదిగా! పట్నంనుంచి మాధవరావు గారొచ్చారని మీ తాతయ్యతోచెప్పి రారా!" అని అక్కురవాడికి పురమాయించిందావిడ.

"మీమామయ్య పోయాడని విని చాలా బాధపడ్డాం బాబూ!..."అంది.

మాధవరావు తల దించు కున్నాడు.

"ఏమిటో..అనుకుంటాంకాని, అంతకన్న చిన్న వయస్సులో పాపం మీనాన్న పోలేదూ? ఆయుష్షు లేకపోతే ఎవరయినా అంతేకదా!".. అంటూ ఆవిడ ఎంతో సానుభూతి వెళ్ళబోసింది.

ఇంతలో కామయ్యగారు వచ్చారు. అతన్ని కుశల ప్రశ్నవేసారు. ఆ కబురూ ఈ కబురూ అయ్యాక "మరి తోటదాకా వెళ్దామా?" అన్నారు.

అతని గుండె ఝల్లుమంది. బలవంతంగా నవ్వు తెచ్చుకున్నాడు: "ఎందుకండీ? నేనింక చూసేదేముంది?..."

కామయ్యగారు గాఢంగా నిట్టూర్చారు. "అంతేలే బాబూ! ఏది ఎంత వరకూ ప్రాప్తమో అంతే!...అయితే మరి వెంకన్నకి కబురు చేస్తాను."

మాధవరావు తలవూపాడు.

కామయ్యగారు ఎవరో కుర్రాడ్ని పిల్చి వెంకన్నకి కబురు చేసారు.


"అన్నట్టు చెప్పటం మరిచాను..." ఆమధ్య రాధమ్మ వచ్చిందోయ్!" అన్నాడు కామయ్యగారు ముఖమింత చేసుకొని.

ఉలిక్కిపడ్డాడు మాధవరావు. "ఎవరండి?" అన్నాడు తడబడుతూ.

"అదే... మర్చిపోయావా? బుచ్చిబాబు గారింట్లో ఉండేవారు... శాంతమ్మ వాళ్ళు. వాళ్ళమ్మాయి రాధ. అస్తమానం మీ యింటికి వస్తూండేది. వారం వారం మీతోపాటు శివాలయానికి వచ్చేది. గుర్తుకు రాలేదూ?"

"ఆఁ!... ఆఁ! గుర్తొచ్చిందండి!..." గుర్తుకు రాకపోవటానికి తను ఎప్పుడు మర్చిపోయాడు కనుక! కాని, ఎందుకు వచ్చింది? ఏమంది? తనగురించి ఏమయినా అడిగిందా?... ఈ ప్రశ్నలు ఎలా అడిగేది? ఏ ముఖం పెట్టుకొని అడిగేది?... అతని మనస్సు పిండిపట్టినట్టయింది!

"ఈవూరి దగ్గర్లో వాళ్ళ బస్సు పాడయిందిట. పోనీ, చిన్నప్పుడు ఉన్నవూరు కదాని చూద్దామని వచ్చిందిట. చాలా మంచి పిల్ల! ఈనాటికూడా మనసున్నా మనూరన్నా ఎంత గుర్తుంచుకున్నావు? పేరు పేరునా అడిగింది! మీ చెల్లెలు శారద గురించి, మీ అక్కయ్య కాత్యాయినిగురించి.. నిన్న మొన్న కల్సుకున్నట్టు మాట్లాడింది..




దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



డా॥ దేవర, షాక 551,
మద్రాసు-17.

ఉచితం! ఉచితం!



Mail Master Voice (WAD)
A/04/2, G.T. Karnal Road,
P.O. Panchavati, DELHI.33.

బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!
స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి

లోధ్ర

75 సంవత్సరములకు పైగా సుఖజీవనమునకు లోధ్ర టానిక్‌ను వాడిన స్త్రీలు ఎందరో!

ఉచిత వైద్య సలహాకు ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు ఈ కూపనును పూర్తిచేసి మీ జాబుతో పంపండి.

పేరు ______
విలాసము ______
______ PIN ______




కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14.

మీకు కావలసిన అన్నిరకముల నాణ్యమైన వస్త్రములకు
న్యూటెక్స్‌టైల్ (బ్యూటీ పారడైజ్)
మెయిన్ రోడ్డు - గుంటూరు-3
ఫోన్ 22357
న్యూన్యూటెక్స్
న్యూయార్క్ సూటింగ్
షోరూమ్
బొంబే డైయింగ్, గ్వాలియర్ సూటింగ్
మెయిన్ రోడ్డు - గుంటూరు-3
నేడే విచ్చేయండి

# కలకాలం నిలిచేది

ఆఫరికి మీ మామిడితోట గురించి కూడా అడిగింది!'' అని గలగల నవ్వింది కామయ్య గారి భార్య.

అవును. రాధ 'మామిడితోట' నెలా మర్చిపోగలదు? ... ఒకటా రెండా? పదేళ్ళపాటు ఆ తోటల్లో తిరిగారు. తమ చేత్తో నాటిన మొక్కలు... తమ కళ్ళ ముందే ఇంతింతై ఇంతింతై తమ ప్రేమలాగే పెరిగి పెద్ద వయ్యాయి. వాటి చల్లని నీడల్లో రానున్న కాలం గురించి తామెన్నో ఊసులాడుకున్నారు. పండించుకుందామను కున్న కలలగురించి తామెన్నో బాసలు చేసు కున్నారు. కాని, విధి వక్రించింది. తమ తియ్యటి కలలన్నీ చెదిరిపోయాయి... వచ్చిన కాలం జీవితాలమీద చేదు ముద్రలు వేసి వెళ్ళిపోయింది!...

"అదేమిటి బాబూ అలా అయి పోయావు?'' అన్నారు కామయ్యగారు.

"అబ్బే, ఏం లేదండి. చెప్పండి... రాధ గురించి చెప్తున్నారు కదూ! ఇంకా ఏమడిగిందండి?'' అన్నాడు ఉద్వేగాన్ని అణచుకుంటూ.

"ఎప్పుడయినా నువ్వు తోట చూసుకో టానికి వస్తున్నావా'' అని అడిగింది.

నెంప పెట్టు పెట్టినట్టయింది మాధవ రావుకి.

"...ఎక్కడో పట్నంలో ఉద్యోగం చేసుకుంటున్నాడని. నీకంత తీరిక లేదని పాపం ఆ అమ్మాయికి తెలియదు. ఇన్నాళ్ళూ నీ మామయ్యే వచ్చి పంట డబ్బు తీసుకువెడుతున్నాడని చెప్పాను. ఏదో నాటికి నువ్వు తప్పకుండా వస్తావని — తోట చూసుకుంటావని చెప్పింది. నీకా తోటంటే చాల ఇష్టమని చెప్పింది. కాని...''

"...నేనీవేళ ఆ తోట అమ్మకోటానికి వచ్చాను!'' అన్నాడు మాధవరావు తల దించుకొని.

కామయ్యగారి మనస్సు ద్రవించింది. బాధపడకు బాబూ! నువ్వుమాత్రం సరదా ఖర్చులకి అమ్ముకుంటున్నావా? ఈ రోజుల్లో ఏదోటి అమ్ముకోందే ఏ తండ్రి కూతురు పెళ్ళి చేయగలుగుతున్నాడు?... మధ్య తరగతివాళ్ళ బ్రతుకులన్నీ ఒక్కలాగునే ఉన్నాయి...''

## కలకాలం నిలిచేది

''...మళ్లీ ఆ తోట కొనాలంటే ఈ జీవితంలో సాధ్యమవుతుందా ?'' తనలో తను అనుకున్నట్టు అన్నాడు.

కామయ్యగారికే మనటానికి పాలుపో లేదు. వాళ్ళమధ్య కాలం స్తంభించి నట్టయింది.

మరి కాసేపటికి తోట కవులుదారు వెంకన్న వచ్చాడు. ఎప్పుడో నూనూగు మీసాల మాధవరావుని చూసాడు. చెంపలు నెరుస్తున్న మాధవరావుని చూడటం అతని కిప్పుడు బాధే అనిపించింది. ''బాబు పెద్దోడయిపోయాడు !'' అన్నాడు.

ఎవరి నవ్వులోనూ జీవంలేదు.

ఆ మాటా ఈ మాటా అయ్యాక ''మరయితే తోట అమ్మక తప్పదా బాబూ !'' అన్నాడు వెంకన్న.

కామయ్యగారు బలవంతంగా నవ్వారు. ''పోనీ, నువ్వో పదివేలు అప్పెట్టరా! తర్వాత పంట సొమ్ములో వాయిదాలుగా చెల్లుపెట్టుకుందుగాని...''

''అంతడబ్బు నాకాడుంటే ఇయేల తోట మరోరికి పోనిత్తానా అయ్యా? ఇన్నేళ్ళు అయ్యకి నామీన నమ్మకున్నదిర్నాది. పంట సేసుకుపోతున్నా! రేపు ఎవొరొత్తారో — ఏవంటారో!...''

''పిచ్చివాడా ! ఈ జీవితంలో ఏదీ శాశ్వతం కాదురా! మనమంతా ఆప్తైను న్నాడే... వాడి చేతిలో బొమ్మలం. ఎలా ఆడిస్తే అలా ఆడాల్సిందే!... అబ్బాయికీ నీకేకాదు. నాకూ బాధగానే వుంది. అయినా, మనకీ బాధ తప్పదు... వెళ్ళి ప్రొద్దున్నే బేరగాళ్ళని వెంటబెట్టుకురా!...''

నోరు విప్పలేక తలవూపి వాళ్ళకి దండం పెట్టి వెళ్ళిపోయాడు వెంకన్న.

ఆ రాత్రి అన్నం సయించలేదు మాధవ రావుకి. అతని మనస్సులోని బాధ నర్థం చేసుకున్న కామయ్యగారు వత్తిడి చేయ లేదు.

ఆ రాత్రి ఎంతసేపటికీ అతనికి నిద్ర పట్టలేదు. వీధిలో మసక వెన్నెల పడు తోంది. ఆ వెలుగులో ఎన్నో చిత్రాలు రూపుకట్టి కనిపించాయి. అతను ఇరవయ్యే ళ్ళుగా వెళ్ళి చూడని మామిడి తోటలోకి అతని మనస్సు గాలిలో తేలిపోతూ వెళ్ళింది.

## మంచు దివ్వెలు!

### డా. దాశరథి

హిమ యవనిక జారిన వేళ
సుమముల మధువూరిన వేళ
బంభరముల నృత్యం, గానం —
బ్రతుకే ఒక నాటకశాల

గాలికి చల్లారిన దీపం
కన్నియ చిరునవ్వుల దీపం
మదిలో ఆ వెలుగే వుంటే
మానవునికి లేదే లోపం

సిత తుషార బిందు మరందం
అతి విశాలవని కానందం
యెండలలో మండే వనిలో
హేమంతం మన కానందం

నీ హాద సుశీతల వాతం
నిరుపేదకు కుఠార ఘాతం
కట్టుగుడ్డ నోచని వానికి
కంబళి యెవడిచ్చును ? ప్రీతం !

నీ వెచ్చని కటాక్ష కీల
నెగడైనది ఈ చలివేళ
చల్లారని నీ అనురాగం
యెల్లకాల మణగారని జ్వాల

## కమల్ భోగ్

కావలసిన వస్తువులు : గోధుమరవ్వ 1 గ్లాసు, చక్కెర 1½ గ్లాసులు, పాలు 1½ గ్లాసులు, డాల్డా — యాలకులు తగినంత.

చేయవలసిన విధానము : పాలు బాగా కాచి ఆ పాలల్లో గోధుమ నూక వేసి కలియ బెట్టాలి. ఉండ కట్టకుండా కొంచెం కొంచెం రవ్వవేసి కలిపితే బాగుంటుంది. బాగా గట్టిపడి ఉడికాక 1 చెమ్చా నెయ్యి వేసి కలిపి దింపి ఒక పళ్లెంలోకి తీసిపెట్టు కోవాలి. ఒక గిన్నెలో పంచదార వేసి కొంచెం నీళ్ళుపోసి తీగపాకం కన్నా కొంచెం గట్టిగా పాకం వచ్చాక గిన్నెను దింపి పెట్టుకోవాలి.

బాణలిలో డాల్డావేసి కాచాలి. గోధుమ నూక ముద్దను చిన్న చిన్న బిళ్లలుగా చేసుకుని కాగిన డాల్డాలో వేయించాలి. వేగిన బిళ్లలను పాకంలోవేసి ఐదారు నిముషాలు ఉంచి పళ్లెంలోకి తీసుకుని యాలకుల గుండ పైన చల్లాలి. యివి వారంరోజులు నిల్వ ఉంటాయి.

— వల్లి శ్రీ నాగరాజు



'...ఇక్కడే ఈ తోటలోనే ఒక చిన్న యిల్లు కట్టుకుంటే ఎంత బావుంటుంది?' అని రాధ.

'అవును. పెళ్ళి చేసుకొని అందులోనే చిలకా గోరింకల్లా కాపురముంటే ఇంకా బావుంటుంది!' అని తను.

''ఊఁ'

'నువ్వలా అంటే ఆ మావిమీద కోయిల కుహూ - అన్నట్టుంది!'

'ఇన్ని కబుర్లు ఎక్కడ నేర్చావు?'

'ఇక్కడే... మావితోటలోని చిన్నదాని దగ్గర !'



## కలకాలం నిలిచేది

"...మళ్లీ ఆ తోట కొనాలంటే ఈ జీవితంలో సాధ్యమవుతుందా ?" తనలో తను అనుకున్నట్టు అన్నాడు.

కామయ్యగారికే మనటానికి మాటలు లేదు. వాళ్లమధ్య కాలం స్తంభించి పోయింది.

మరి కాసేపటికి తోట కవులుదారు వెంకన్న వచ్చాడు. ఎప్పుడో నూనూగు మీసాల మాధవరావుని చూసాడు. చెంపలు నెరుస్తున్న మాధవరావుని చూడటం అతని కిప్పుడు బాధే అనిపించింది. "బాబు పెద్దోడయిపోయాడు !" అన్నాడు.

ఎవరి నవ్వులోనూ జీవంలేదు.

ఆ మాటా ఈ మాటా అయ్యాక "మరయితే తోట అమ్మక తప్పదా బాబూ !" అన్నాడు వెంకన్న.

కామయ్యగారు బలవంతంగా నవ్వారు. "పోనీ, నువ్వే పదివేలు అప్పెట్టరా ! తర్వాత పంట సొమ్ములో వాయిదాలుగా చెల్లుపెట్టుకుందుగాని..."

"అంతడబ్బు నా కాడుంటే ఇయేల తోట మరోరికి పోనిత్తానా అయ్యా ? ఇన్నేళ్లు అయ్యాకి నామీన నమ్మకుదిర్నాది. పంట సేసుకుపోతున్నా ! రేపు ఎవొరొత్తారో — ఏమంటారో !..."

"పిచ్చివాడా ! ఈ జీవితంలో ఏదీ శాశ్వతం కాదురా ! మనమంతా ఆ పైన ఉన్నాడే... వాడి చేతిలో బొమ్మలం. ఎలా ఆడిస్తే అలా ఆడాల్సిందే !... అబ్బాయికీ నీకే కాదు. నాకూ బాధగానే వుంది. అయినా, మనకీ బాధ తప్పదు... వెళ్లి ప్రొద్దున్నే బేరగాళ్లని వెంటబెట్టుకురా !..."

నోరు విప్పలేక తలవూపి వాళ్లకి దండం పెట్టి వెళ్లిపోయాడు వెంకన్న.

ఆ రాత్రి అన్నం సయించలేదు మాధవరావుకి. అతని మనస్సులోని బాధ సర్దుం చేసుకున్న కామయ్యగారు వత్తిడి చేయలేదు.

ఆ రాత్రి ఎంతసేపటికీ అతనికి నిద్ర పట్టలేదు. వీధిలో వసక వెన్నెల పడుతోంది. ఆ వెలుగులో ఎన్నో చిత్రాలు రూపుకట్టి కనిపించాయి. అతను ఇరవయ్యేళ్ళుగా వెళ్లి చూడని మామిడి తోటలోకి అతని మనస్సు గాలిలో తేలిపోతూ వెళ్ళింది.

# మంచు దివ్వెలు !

### డా. దాశరథి

హిమ యవనిక జారిన వేళ
సుమముల మధువూరిన వేళ
బంభరముల నృత్యం, గానం —
బ్రతుకే ఒక నాటకశాల

గాలికి చల్లారిన దీపం
కన్నియ చిరునవ్వుల దీపం
మదిలో ఆ వెలుగే వుంటే
మానవునికి లేదే లోపం

సిత తుషార బిందు మరందం
అతి విశాలవని కానందం
యొండలలో మండే వనిలో
హేమంతం మన కానందం

నీ హార సుశీతల వాతం
నిరుపేదకు కుఠార ఘాతం
కట్టుగుడ్డ నోచని వానికి
కంబళి యెవడిచ్చును ? ప్రీతం !

నీ వెచ్చని కటాక్ష కీల
నెగడైనది ఈ చలివేళ
చల్లారని నీ అనురాగం
యెల్లకాల మణగారని జ్వాల

## కమల్ భోగ్

కావలసిన వస్తువులు : గోధుమరవ్వ 1 గ్లాసు, చక్కెర 1½ గ్లాసులు, పాలు 1½ గ్లాసులు, డాల్డా-యాలకులు తగినంత.

చేయవలసిన విధానము : పాలు బాగా కాచి ఆ పాలల్లో గోధుమ నూక వేసి కలియబెట్టాలి. ఉండ కట్టకుండా కొంచెం కొంచెం రవ్వవేసి కలిపితే బాగుంటుంది. బాగా గట్టిపడి ఉడికాక 1 చెమ్చా నెయ్యి వేసి కలిపి దింపి ఒక పళ్లెంలోకి తీసిపెట్టుకోవాలి. ఒక గిన్నెలో పంచదార వేసి కొంచెం నీళ్లుపోసి తీగపాకం కన్నా కొంచెం గట్టిగా పాకం వచ్చాక గిన్నెను దింపి పెట్టుకోవాలి.

బాణలిలో డాల్డా వేసి కాచాలి. గోధుమ నూక ముద్దను చిన్న చిన్న బిళ్లలు గా చేసుకుని కాగిన డాల్డాలో వేయించాలి. వేగిన బిళ్లలను పాకంలోవేసి ఐదారు నిముషాలు ఉంచి పళ్లెంలోకి తీసుకుని యాలకుల గుండ పైన చల్లాలి. యివి వారంరోజులు నిల్వ ఉంటాయి.

— వల్లి శ్రీ నాగరాజు



'...ఇక్కడే ఈ తోటలోనే ఒక చిన్న యిల్లు కట్టుకుంటే ఎంత బావుంటుంది?' అని రాధ.

'అవును. పెళ్లి చేసుకొని అందులోనే చిలకా గోరింకల్లా కాపురముంటే ఇంకా బావుంటుంది!' అని తను.

"ఊఁ'

'నువ్వలా అంటే ఆ మావిమీద కోయిల కుహూ - అన్నట్టుంది!'

'ఇన్ని కబుర్లు ఎక్కడ నేర్చావు?'

'ఇక్కడే... మావితోటలోని చిన్నదాని దగ్గర !'



మామిడితోటకి ఒక్కసారి వెడితే మనస్సుకి కొంచెమయినా ఉపశాంతి దక్కుతుందేమో! కొన్ని గంటల తర్వాత ఇక ఆ లోటు ఎలాగా తనది కాదు.

తెల్లవారిన వెంటనే తోట కొకసారి వెళ్ళాలని నిశ్చయించుకున్నాడు అతను. ఆ తర్వాత ఎప్పుడో మాగన్నుగా నిద్ర పట్టింది.

కామయ్యగారి మాటలు వినిపించి మెలకువ వచ్చింది అతనికి. గబగబా లేచి కాలకృత్యాలు తీర్చుకున్నాడు. స్నానంచేసి బట్టలు మార్చుకొని కాఫీ తాగాడు.

"గుడికి వెళ్ళొద్దామా మాధవా?" అని అడిగారు కామయ్యగారు.

ఒక క్షణం తటపటాయించి _"ఒక్కసారి





**శుద్ధమైన ఎఓ కొబ్బరినూనె కొబ్బరికాయల యొక్క సహజమైన గుణాలు, తీయని పరిమళం నిలిపేందుకుగాను రెండుసార్లు వడగట్టబడుతుంది.**

శుద్ధమైన ఎఓ కొబ్బరి నూనె
ఎన్నికచేయబడిన ఎండు కొబ్బరి
చిప్పలనుండి తయారుచేయబడుతుంది
రెండుసార్లు వడకట్టబడుతుంది,
అంతే, మరేదీ చేర్చబడదు.
స్ఫటికంలా స్వచ్ఛమైనది. కొబ్బరి
కాయల తీయని పరిళంగలది.
శుద్ధమైన ఎఓ కొబ్బరి నూనె—
సంవత్సరాలుగా శుద్ధతకు
పేరెన్నికగన్నది




ఆరోగ్యకరమైన
రీతిలో సీల్ చేసిన
టిన్ లు : 5 సైజులలో
సీసాలు : 2 సైజులలో

Grant's TL

**అహమద్ మిల్స్**
బొంబాయి • కలకత్తా • న్యూ ఢిల్లీ
అహ్మదాబాద్, • బెంగుళూర్ • ధన్ బాద్

తోటచూసి రావాలని వుంది బాబాయ్!" అన్నాడు.

ఆయన జాలిగా చూసారు. "దారి గుర్తుందా?... ఎవర్నయినా పంపనా?"

"వెళ్ళగలనులెండి." అని ఆయన మరో మాట మాట్లాడ్డానికి ముందే బయలుదేరా డతను. ఎవర్నీ అడగవల్సిన అవసరమే రాలేదు. అతని కాళ్ళే అతన్ని తోటదాకా తీసుకు వెళ్ళాయి. చిన్ననాటి స్మృతులకున్న బలం అంతటిది!

ఎవరో పరుగులు పెట్టినట్లు ఎండు టాకులు గలగల చప్పుడయ్యాయి. రాధ కాదుకదా?... అతని గుండె ఝల్లుమంది, క్షణం నిలబడి చుట్టూ చూసాడు... ...ఉడుతల క్రీడలు!

ఎవరో సున్నితంగా నవ్విన సవ్వడి. ఒళ్ళు గరిపొడిచి మళ్ళీ ఆగాడు... కొమ్మల గుబుర్లో కూర్చున్న పిట్టల కువకువలు!

ఎంతో పరిచయమున్నట్లు అతని కాళ్ళు తోట మధ్యకి దారితీసాయి... అవే! రాధ—తనూ నాటిన చెట్లు అవే!

పదిగజాల దూరంలోకి వచ్చేసరికి అతనికి గుండెలు దడదడలాడాయి. ముచ్చెమటలు పోసాయి. చెట్లను చూసినందుక్కాదు... ఆ చెట్లమీద చెక్కిన పేర్లు చెక్కు చెదర కుండా ఉన్నందుకు!

ఆ చెట్టుమీద తను చెక్కినపేరు 'రాధ' ఈ చెట్టుమీద రాధ చెక్కిన 'మాధవ్'.

ఒక్కటికాదు... రెండు కాదు... పాతి కేళ్ళ క్రితం చెక్కిన పేర్లు! కొన్ని గంటల క్రితం చెక్కినట్లు ఎంత చక్కగా ఉన్నాయి! ఎంత కళకళలాడు తున్నాయి!

వణికే కాళ్ళని నిల్ద్రొక్కుకొని దగ్గరికి వెళ్ళాడు... చెట్టుమీద వున్న 'రాధ' పేరుని వ్రేళ్ళతో తడిమాడు. అతని ఒళ్ళు పులక రించింది. కళ్ళల్లోకి నీళ్ళు చింది వచ్చాయి. 'రాధా! రాధా!' అని గొణుక్కున్నాడు... అటు చూసాడు. ఆ చెట్టు దగ్గర వయా థంగా మునివ్రేళ్ళమీద కూర్చుని చిన్నారిరాధ 'మాధవ్' పేరు చెక్కుతున్నట్లే అనిపిం చింది. గబగబా అటు అడుగులు వేసాడు. 'మాధవ్' పేరు సరిగా కనపడలేదు. అతనికి కన్నీటిపొర అడ్డు వచ్చాయి. పటుక్కున చేరుమాలుకి కళ్ళొత్తుకున్నాడు...

"ఎవరు బాబుగారూ?" అన్న మాటలకి ఉలిక్కి పడ్డాడు. స్పృహలోకి వచ్చి వెనక్కి తిరిగాడు.

పది పన్నెండేళ్ళ పల్లె పడుచు. చితుకు లేరుకొనే బుట్టతో నిలబడి వుంది. అతని వైపు కళ్ళింత చేసుకొని చూస్తోంది.

"గొంతులో సుడులు తిరుగుతున్న ఆవేదన అతని గొంతు పెగలనివ్వలేదు.

"పేర్లు చదువుతున్నారా?" అని లేతగా నవ్వింది ఆ పిల్ల. పగలే వెన్నెల కురిసి నట్లయింది.

మాధవరావు తలవూపి "ఎవరు చెక్కారు?" అని అడిగాడు.

"అబ్బో. ఇప్పుడేటి ఎప్పుడో నే పుట్ట క్కితం... మాయమ్మ నాయంతున్నప్పుడు సెక్కినారంట. ఈయమ్మ ఆ అయ్యపేరు ఆ అయ్య ఈయమ్మ పేరు సెక్కినారంట. ఈ తోట ఆ అయ్యదే! ఆ అయ్యన్ని నెప్పుడూ సూడ్నేదుకాని... ఈయమ్మను సానాసార్లు సూత్తానే ఉన్నా!..."

అతను నిర్ఘాంతపోయాడు. "ఎక్కడ? ఎక్కడ చూస్తున్నావు?" అని కంగారుగా అడిగాడు.

అతనివైపు చిత్రంగా చూసిందా పిల్ల. "ఈడనే... ఈ సెట్లకాడనే సూత్తున్నా నయ్యా! ఆయమ్మ పెతేడు కాపుకాలంలో వస్తది ... కాపు కాలమన్నానని కాయలు కోస్కోటానిక్కాదు. అదేమో నాకు తెల్దు. ఆయమొచ్చేలోపలికి ఈసెట్లనిండ కాయ తిరగబడిపోతాయి' కొమ్మ లి రి గి పో యే న్ని కాయలు. ఈ సెట్టు కాయోటి—ఆసెట్టు కాయోటి ఆ యమ్మ కోసుకెల్తది. ఈడనే కూకుంటది. అట్టా సెట్లకేసి సూత్తా కూకుంటది. ఆయమ్మ అలా కూకుంటే ఎంతో సిత్రంగా ఉంటది. కూకోని కూకోని ఎల్లిపోతది. ఎల్లిపోయేటప్పుడు నాకో రూపా యిచ్చెల్తది. [illegible] ఒద్దన్నా యినుకోదు. మాయమ్మ కాయమ్మ బాగా తెల్సునంట. నే పుట్టక్కితం మాయమ్మకీ అలాగే యిచ్చే దంట... మాయమ్మ తోసనప్పుడల్లా ఈ పేర్లమీద మల్లీ మల్లీ సెక్కేదంట ... ఇప్పుడు నామా సెక్కుతుంటాను... నిన్న [illegible]నాడే సెక్కాను. బాగున్నయ్యా?..." ఆ పిల్ల అమాయకంగా నవ్వి అడిగింది.

నోటమాట రాక తల వూపాడతను.

ఈ జీవితంలో ఏదీ శాశ్వతం కాదన్నారు. కాదాయి. అది నిజంకాదు! ఇరవయ్యేళ్ళ క్రితం శివాలయంలో బాబాయి దీపారాధన చేసేవారు. గుడిగంటలు మ్రోయించేవారు. ఇప్పుడాయన స్థానంలో ఆయన కొడుకు నిత్యదీపారాధన చేస్తున్నాడు. గుడిగంటలు అవిరామంగా మ్రోగుతూనే ఉన్నాయి!

అలాగే మామిడితోటలో రాధా మాధవుల పేర్లు మాసిపోలేదు. ఒకప్పుడు మాణిక్యం చెక్కింది. ఇప్పుడామె కూతురు చెక్కు తోంది... రాధ ప్రేమ కలకాలం నిలిచేది!.. ఎన్నటికీ తరగనిది. కరగనిది!

ఆమె — తన గుడిలో నిత్య ఆరాధన జరుగుతోందని తెల్సుకొని ముగ్ధురాలవు తున్న దేవత. ఆమె — స్వయంగా వచ్చి పావనం చేస్తున్న స్థలం ఇది. ఇక్కడ తనకు అడుగుపెట్టే అర్హతకూడా లేదు.

కన్నది విన్నది అతని గుండె కుదుళ్ళని కదలిస్తోంది. పెదవి కదిపితే దుఃఖం పొంగి వచ్చేలా వుంది!

"కాని, ఆ అయ్య పట్నం మించొచ్చా రంట! తోట అమ్మేత్తారంట! రేత్రి తాత అమ్మతో సెప్తుంటే యిన్నాను. ఇంకీతోట మాకుంటదో లేదో! మల్లీ కాపు కాలాని కాయమ్మ ఒస్తే..."

ఇంక అక్కడ నిలబడటం అతని శక్యం కాలేదు. గిరుక్కున వెనక్కి తిరిగి గబ గబ ఊరువైపు అడుగులు వేసాడు.

"ఎల్లిపోతున్నారేటయ్యా!" ఆ పిల్ల వెనక పరిగెత్తు కొస్తున్నా అతను వినిపించు కోలేదు.

చెమటలు కక్కుతూ వచ్చిన మాధవ రావుని చూసి "నువ్వొక్కడివే వచ్చావేమిటి బాబూ! వెంకన్న వెంగాళ్ళని తీసుకొని తోటకేసే వచ్చాడుగా! మరి మీక్కనపడ లేదూ?" అని అడిగాడు కామయ్యగారు.

అతనామాటె వినిపించుకున్నట్లులేదు. గబగబా లోపలికెళ్ళి తన చేతిసంచీ సర్దు కున్నాడు. "మీకే శ్రమ యిచ్చినందుకు నన్ను క్షమించండి బాబాయ్! నేను మామిడి తోట అమ్మను. నా కమ్మాలని లేదు. వెంకన్న వస్తే చెప్పెయ్యండి!"

కామయ్యగారింకా [illegible]. ఆయన భార్య నోరు విప్పలేదు— మాధవ రావు వడివడిగా బస్టాండు వైపు అడుగులు వేసాడు!